ప్రజాశక్తి

Vol. 2, no. 49

(Feb. 22, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 49

(Feb. 22, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

1950 మంది కమ్యూనిస్టులు 1946 లో జైళ్లలో పడ్డారు

(మా విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

అహమ్మద్ జాఫర్ ప్రశ్నకు సమాధానం చెపుతూ సర్దార్ పటేల్ కేంద్ర శాసనసభలో 1946 లో దేశం మొత్తంమీద 1950 మంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారని చెప్పారు. 1947 అరెస్టులు వీనిలో చేరలేదు. సంస్థానాలలో అరెస్టయినవారి సంఖ్య చేర్చబడలేదు. ఈ అరెస్టులను గురించి వివరాలు తెల్పడానికి ఆయన నిరాకరించాడు.

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 22—2—47 శనివారం [సంచిక 49

పెడన ఫ్యాక్టరీకార్మికుల విజయం

బందరు, ఫిబ్రవరి 21

చాలదినాలుగా సాగుతూన్న పెడన ఫ్యాక్టరీకార్మికులసమ్మె నేటితో ముగిసింది. డిప్యూటీకలెక్టరు మధ్యవర్తిత్వం వహించి కూలీలరేటు పెంచుతామనీ, సమ్మెలోపాల్గొన్నందుకు యెవరిపైనా చర్యతీసికోమనీ హామీయిచ్చారు. అందుచే సమ్మె అపుచేయబడిందని కామ్రేడ్ సుబ్బారావుగారు తెలియజేస్తున్నారు.

భారతదేశ సమైక్యతను విచ్ఛిన్నంచేసే పన్నాగం

రాష్ట్రాలతో, సంస్థానాలతో ప్రత్యేక ఒడంబడికలు

అధికారం అప్పగింతకు వ్యవధి 1948 జూన్

భారతసమస్యపై బ్రిటిష్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 20

బ్రిటిష్‌ప్రధాని ఆట్లీ కామన్సుసభలో భారత సమస్యపై ఒక ప్రకటనచేశారు. ఇందులోని ముఖ్యాంశాలు:

(1) 1948 జూనులోగా బాధ్యతగల భారతీయులచేతికి అధికారాన్ని అప్పగించేందుకు తగినచర్యలు తీసుకోవాలని బ్రిటిష్‌ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

(2) ఆ గడువులోగా రాజ్యాంగసభ రాజ్యాంగశాసనాన్ని నిర్మించకపోతే, కేంద్రప్రభుత్వాధికారం ఎవరికి అప్పగించాలి? అధికారం ఏదో ఒక పద్ధతిలో ఉన్న కేంద్రానికి అప్పగించాలా? లేక కొన్నిప్రాంతాలలో ఇప్పుడున్న రాష్ట్రప్రభుత్వాలకే అప్పగించాలా? లేకమరొకవిధంగా అప్పగించాలా అనే విషయాన్ని బ్రిటిష్‌ప్రభుత్వం ఆలోచిస్తుంది.

(3) సంస్థానాల విషయంలో బ్రిటిష్‌ప్రభుత్వానికున్న సార్వభౌమాధికారాలను ఏవిధమైన బ్రిటిష్ఇండియా ప్రభుత్వానికిగాని అప్పగించే ఉద్దేశం బ్రిటన్‌కు లేదు.

(4) ఇప్పుడున్న వైస్రాయి లార్డువేవెల్ ఉద్యోగం రద్దవుతుంది. ఈయనస్థానే వైస్రాయిగా లార్డుమౌంటుబాటన్ నియమించబడినాడు. మార్చి నెలలో అతడు ఉద్యోగస్వీకారం చేస్తాడు. లార్డువేవెల్‌ను పదవినుండి తొలగించడానికి కారణమేమని చర్చిల్ ప్రశ్నించాడు. పరిస్థితులుమారుతున్న ఈ సమయంలో మార్పు అవసరమని భావించామని ఆట్లీఅన్నాడు. కారణాలుచెప్ప నిరాకరించాడు.

★

ప్రకటన పూర్తిపాఠం

ఆట్లీ చేసిన ప్రకటన పూర్తిపాఠం ఇలా ఉంది:

"భారతదేశంలో స్వపరిపాలనం ఏర్పడడానికే తొలినుంచి బ్రిటిష్ మంత్రివర్గాలు పనిచేస్తూ వచ్చాయి. ఈ విధానాన్ని అనుసరించి చాలవరకు బాధ్యతను భారతీయులకు అప్పగిస్తూ వచ్చారు. నేడు పౌరపాలన, భారత సైనికదళం చాలవరకు భారతీయులపై ఆధారపడిఉన్నది. 1919, 1935 లలో పార్లమెంటు ఆమోదించిన భారతచట్టాలు రాజకీయాధికారాన్ని ఎక్కువభాగం భారతీయులకు అప్పగించాయి. 1940 లో కొయలిషను ప్రభుత్వం, భారతీయులే తమదేశానికి నూతన రాజ్యాంగచట్టాన్ని నిర్మించుకోవాలనే సూత్రాన్ని గుర్తించింది. ఇందుకై యుద్ధం ముగిసిన వెంటనే రాజ్యాంగసభను ఏర్పరచవలసిందని 1942 క్రిప్సు ప్రతిపాదనల్లో బ్రిటన్ కోరింది.

బ్రిటిష్ ప్రణాళిక కథ

"ఈవిధానం మంచిదని, ప్రజాతంత్రబద్ధమని బ్రిటిష్ ప్రభుత్వం నమ్మింది. అందుకే మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ పనిని కొనసాగించాలని ప్రయత్నించాం. గత మార్చి 15 వ తేదీ ప్రధాని చేసిన ప్రకటనను పార్లమెంటులోను ఈదేశంలోను, పక్షువంంది ఆమోదించారు. భారతీయులే వారి రాజ్యాంగాన్ని వారు ఏర్పరచుకోవాలని ఆ ప్రకటన స్పష్టపరిచింది. భారత ప్రభుత్వబాధ్యత భారతీయులకు ఇవ్వవలసిన సమయం ఆసన్నమైనదని తెలిపింది.

"అధికారం మార్పు సజావుగా జరిగేందుకు, భావిరాజ్యాంగచట్ట నిర్మాణ మెలా సాగాలో నిశ్చయించేందుకు బ్రిటిష్ రాయబారులు ఇండియాకు వెళ్ళి, మూడు నెలల దాకా భారతనాయకులతో సంప్రతించారు. తామే చొరవ తీసుకోనిది సమాధానం సాధ్యం కాదనుకున్నతర్వాత, తామే కొన్ని ప్రతిపాదనలు చేశారు.

"అన్నివర్గాల ప్రతినిధులతో చేరిన రాజ్యాంగసభ భావి రాజ్యాంగ శాసనాన్ని నిర్మించాలని వారు ప్రకటించిన బ్రిటిష్ ప్రణాళికలో వున్నది.

"బ్రిటిష్ రాయబారులు తిరిగి వచ్చిన తర్వాత కేంద్రంలో ప్రధాన మతాలకు చెందిన రాజకీయ నాయకులతో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. నేడున్న రాజ్యాంగ శాసనానికి లోబడే వారికి ఎక్కువ అధికారాలు ఇవ్వబడినవి. అన్ని రాష్ట్రాలలోను శాసన సభలకు బాధ్యత వహించే ప్రభుత్వాలు ఏర్పడినవి.

రాజ్యాంగసభ పని చేయలేకపోయింది

"నేటికీ భారతీయ పక్షాలలో విభేదాలున్నవని విచారిస్తున్నాము. ఇందువల్ల రాజ్యాంగసభ ఉద్దేశించిన రీతిగా పని చేయలేకపోతున్నది. ఆ సభ అందరికీ ప్రాతినిధ్యం వహించాలనేదే బ్రిటిష్ ప్రణాళిక సారాంశం.

అధికారం మార్పుకు అవధి

"అన్ని పార్టీలు అంగీకరించిన రాజ్యాంగంతో నియమితులైన అధికారులకు బాధ్యత అప్పగించాలని బ్రిటన్ వాంఛిస్తున్నది. కాని అలాంటి రాజ్యాంగంకాని, అలాంటి అధికారులు కాని ఏర్పడతారన్న అవకాశం ఏమీ దురదృష్టవశాత్తు కనిపించడంలేదు. ఈ సందిగ్ధావస్థ చాల ప్రమాదకరమైనది. దీనింక కొనసాగించ వీలేదు మా నిశ్చితాభిప్రాయం 1948 జూన్ నెల దాటకముందే, బాధ్యతగల భారతీయులకు అధికారాన్ని అప్పగించాలని. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టపరుస్తున్నాము.

శాంతివిచ్ఛిన్నకుల శాంతిబోధలు

"40 కోట్ల ప్రజలు గల ఈ మహాదేశం గత శతాబ్దినుండి బ్రిటిష్ సామ్రాజ్యంలో శాంతిభద్రతలను అనుభవించింది. ఆర్థికాభివృద్ధి జరగాలన్నా, జీవితప్రమాణం పెరగాలన్నా నేడు శాంతిభద్రతలు మునుపటికన్నా అత్యవసరం.

"ప్రజాబలం కలిగి, శాంతి భద్రతలను నెలకొల్పగలిగి, న్యాయంగా సమర్థంగా పరిపాలించగల ప్రభుత్వానికి తమ బాధ్యతను అప్పగించాలని బ్రిటిష్‌ప్రభుత్వం ఆందోళన పడుతున్నది. కాబట్టి అన్నిపార్టీలు తమ విభేదాలను మానుకొని, వచ్చేసంవత్సరం తమపై పడనున్న పెద్ద బాధ్యతలను నిర్వహించేందుకు సిద్ధమవాలి.

"కొన్ని నెలలు శ్రమపడి, రాజ్యాంగ సభ నెలా ఏర్పరచాలి అనేఅంశంలో బ్రిటిష్ రాయబారులు, సమాధానం కుదర్చగలిగారు. ఆపద్ధతి బ్రిటిష్‌ప్రణాళికలో వివరింపబడినది. ఈ ప్రణాళికను అనుసరించి సమగ్రప్రాతినిధ్యం గల రాజ్యాంగసభ తయారుచేసిన రాజ్యాంగచట్టాన్ని పార్లమెంటుకు సిఫారసు చేసేందుకుమేముండులో అంగీకరించాము.

కేంద్రానికో లేక రాష్ట్ర ప్రభుత్వాలకో అధికారం అప్పగింత

"కాని, అలాంటి శాసనాన్ని 7 వ పేరాలోని వ్యవధి(జూన్ 1948) లోగా రాజ్యాంగ సభ నిర్మించే అవకాశం లేదనితోస్తే, అసలేదినాటికి బ్రిటిష్ ఇండియాలోని కేంద్ర ప్రభుత్వాధికారాలను ఎవరికి అప్పగించాలి అనేది బ్రిటిష్ ప్రభుత్వం ఆలోచించ వలసి వస్తుంది. మొత్తంమీద ఏదోఒక కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాలా, లేక కొన్ని ప్రాంతాలలో ఇప్పుడున్న రాష్ట్రప్రభుత్వాలకు అప్పగించాలా, లేక భారత ప్రజలకు అనుకూలమూ, సహకారము అయిన మరొక పద్ధతిలో అప్పగించాలా అనేది బ్రిటిష్ ప్రభుత్వం ఆలోచిస్తుంది.

"సమగ్రమైనఅధికార మార్పు 1948 జూన్ వరకు జరగకపోయినప్పటికి ముందుగనే కొన్నిఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. పౌర పాలన, భారత దేశరక్షణకు అవకాశాలు కల్పించాలి. కాని అధికారంమార్చే కార్యక్రమం సాగేకొలది 1935 భారతచట్టంలోని షరతులను తు. చ. తప్పకుండా అనుసరించడం కష్టతర మవుతుంది. అధికారం మార్పును అమలు జరిపేందుకు త్వరలోనే ఒకచట్టం ప్రవేశపెడతాము.

సంస్థానాల అధికారం కేంద్రప్రభుత్వానికి అప్పగించరు

"స్వదేశ సంస్థానాలపై బ్రిటన్ సార్వభౌమాధికారాలను ఏవిధమైన బ్రిటిష్ ఇండియా ప్రభుత్వానికి కాని అప్పగించే ఉద్దేశంమాకులేదు. 1948 జూన్‌లోగా సార్వభౌమాధి కారాలను మొత్తంగా రద్దుపరచే ఉద్దేశమూ లేదు. కాని ఈ సంధి సమయంలో ఆయా ప్రత్యేక సంస్థానాలకు బ్రిటిష్ ప్రభుత్వానికి ఉన్న సంబంధాలు ఒడంబడిక ల ద్వారా మార్పులుజరిగే అవకాశమున్నది. (మిగతా 4 వ పేజీలో)

అసలు సమస్యకు స్వస్తి

కాంగ్రెస్ ప్రశ్నకు జవాబుసున్న

బ్రిటిష్ ప్రకటనపై కాంగ్రెస్ లీగు భావాలు

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

విలేఖరులందరు ఉత్సుకులై ఉండగా ఆట్లీ ప్రకటన వచ్చింది. అది చదివి చాల మంది విస్తుపోయారు.

ఈ రోజుల్లో చాల వదంతులు వ్యాపించాయి. లీగు సభ్యులను తాత్కాలిక ప్రభుత్వము నుండి తొలగిస్తారని, లేదా కాంగ్రెస్ సభ్యులు రాజీనామా ఇస్తారని అందరు అనుకున్నారు. లీగు రాజ్యాంగసభలో చేరకుండా తాత్కాలికప్రభుత్వంలో ఉండదలిస్తే కాంగ్రెస్‌వారుడు రాజీనామా ఇవ్వాలని నిశ్చయించుకొన్నమాట వాస్తవం. ఇందుకు సర్దారు గాంధీజీ కూడ అనుమతించారు. ఈ నిర్ణయాన్ని బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ విషయమై బహిరంగప్రకటనలు కూడ కాంగ్రెస్‌నాయకులు కొందరు చేశారు.

ప్రతిసారీ బ్రిటన్‌కు, లీగుకు లొంగిపోతుండడం సాధ్యంకాదని, ఇలా ఏమీ చేయ వీలులేకుండా ప్రభుత్వంలో ఉండడం వల్ల ప్రజాభిమానం పోతుందని ఒక కాంగ్రెస్ నాయకుడన్నాడు.

వేవెల్ లీగు పక్షపాతి అని కూడ కాంగ్రెస్‌వారు అభిప్రాయపడ్డారట. ఇలాంటి పరిస్థితిలో బ్రిటిష్ ప్రకటన వెలువడింది.

లీగువర్గాలలో సంతృప్తి

ఈ ప్రకటనపై లీగు వర్గాలలో సంతృప్తి కనబడుతున్నది. ఈ ప్రకటనలో ఏరాష్ట్రానికి ఆరాష్ట్రానికి అధికార మప్పగిస్తామని కూడ ఉన్నది కాబట్టి తమకిది విజయమని వారు భావిస్తున్నారు. జిన్నా రాజనీతికిది విజయమని వారు చెప్పుకుంటున్నారు.

డాన్ (లీగుపత్రిక) ఈరోజిలా వ్రాసింది. "ఈ ప్రకటన నూతన దృక్పథాన్ని తెలియజేస్తున్నది. ఆట్లీ అతని సహచరులూ లీగు తొలినుంచీ చెప్పిన దానిని అర్థముగ్రహించారు. అందరికీ సమాధానం కల్పించేచట్టం తయారవుతుందనుకోవడం వట్టి భ్రమఅని లీగు తొలుతనే చెప్పింది. ఇప్పుడు పనిచేస్తున్న రాజ్యాంగసభ అందరికి ప్రాతినిధ్యం వహించడంలేదు.

"ఈ ప్రకటనకు ముస్లిములు స్వాగతమిస్తారు. బ్రిటిష్ ప్రభుత్వం అధికారాన్ని అప్పగించడంలో సంప్రతింపులు జరిపి ఒడంబడికలు చేసుకుంటామన్నారు. ఇక్కడ స్పష్టంగా హిందూ ప్రాంతాలకు కాంగ్రెస్‌తోనూ, ముస్లింప్రాంతాలకు లీగుతోనూ ఒడంబడికలు చేసుకుంటామని చెప్పి ఉండవలసింది.

కాంగ్రెస్‌కు దెబ్బకొట్టిందని 'డాన్'

"కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వంలో లీగు సభ్యులను తొలగించాలని పెట్టుకున్న అర్జీని బ్రిటన్ గమనించనైనా లేదు. ఇక అనుమతించడం అసలే లేదు."

కరాచీలో జిన్నాను చూడగా ఇలా అన్నాడు: ఇదిచాల ప్రధానమైన ప్రకటన. చక్కగా పరిశీలించిగాని ఏమీ చెప్పలేదు. త్వరలోనే మేము సమాలోచిస్తాము".

కాంగ్రెస్‌వర్గాల అసంతృప్తి

కాంగ్రెస్ నాయకులు మాత్రం ఈ ప్రకటనతో ఏమీ సంతృప్తి చెందలేదు. కాని ఒకటి మాత్రం స్పష్టం. తాత్కాలిక ప్రభుత్వం నుండి రాజీనామా ఇస్తామనే ప్రసక్తి అంతమయినట్టే ఒక ప్రధాన కాంగ్రెస్ నాయకుని కలుసుకొనగా ఆయన ఇలా తెలియజేశాడు:

"భారత దేశాన్ని విడిచి వెళ్ళేందుకు ఒక తేదీని నిర్ణయిస్తున్నది గనక ఈ ప్రకటనకు స్వాగతమిస్తాము." వైస్రాయి మార్పు కూడ కాంగ్రెస్‌ను సంతృప్తి పరచేందుకే చేశారు.

ఇక్కడి జాతీయ పత్రికలన్నీ మౌంటుబాటన్ నియామకాన్ని పొగుడుతున్నవి. నెహ్రూకు ఆయన మిత్రుడని రాస్తున్నవి.

ఈప్రకటనవల్ల ఇప్పటికేమో తాత్కాలిక ప్రభుత్వం ఇలాగే తగాదాలతో పని చేయవలసి ఉంటుంది. విదేశ రాయబారుల నియామకంలోను, జ్రేప్ కమిషన్ల నియామకంలోను కాంగ్రెస్ లీగు సభ్యులకు ప్రభుత్వంలో చాల విభేదాలున్నవని తెలుస్తున్నది.

అసలీ సమస్య ఎలా పరిష్కారం అవుతుందనేది బ్రిటిష్ ప్రకటన తేల్చలేదు.

ఇదంతా తేనెపూసిన కత్తి

ఈప్రకటన పూర్తిగా తేనెపూసిన కత్తిలా ఉంది. కేంద్ర ప్రభుత్వాలకో, లేదా కొన్ని ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వాలకో అధికారం అప్పగిస్తామనడంవల్ల, భారత దేశ సమైక్యతను భంగంచేసి ఎవరికి వారిలో ఒడంబడికలు చేసుకోవాలని బ్రిటన్ చూస్తున్నది. ప్రతిసంస్థానానికి ఆ సంస్థానంతో ఒడంబడికలు చేసుకుంటానంటున్నది. ఆర్థికంగా భయపడవలసిన పనిలేదని బ్రిటిష్ పెట్టుబడిదారులకు ఆట్లీ అభయమిచ్చాడు.

ఇలాంటి విచ్ఛిన్న ప్రయత్నాలను, ఏదో తేదీ నిర్ణయంచూపి కప్పిపుచ్చాలని బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

కన్సర్వేటివ్‌ల వ్యతిరేకత

లండన్, ఫిబ్రవరి 20

ఆట్లీ, లారెన్సుల ప్రకటనలు అయిన వెంటనే ప్రభువుల సభలోని కన్సర్వేటివ్ సభ్యులు సమావేశమై ఒకతీర్మానం తయారు చేశారు. "మైనారిటీలకు రక్షణ ఏర్పరచకుండా, అధికారం అప్పగింతకు ఒకతేదీని నిర్ణయించడం ఇండియాశాంతిభద్రతలకు నష్టకారణం" అని ఆ తీర్మానంలో ఉంది.

దీనిని మంగళవారం భారతదేశంపైజరుగనున్నచర్చలో పార్లమెంటులో ప్రతిపాదిస్తారు.

ప్రజాశక్తి

1947 ఫిబ్రవరి 22 : శనివారం

ప్రజలకుగాని, కార్మికులకుగాని ప్రయోజనంలేని రైల్వే బడ్జెట్

తాత్కాలిక జాతీయ ప్రభుత్వం 1947–48 సంవత్సరపు రైల్వే బడ్జెట్‌ను కేంద్రశాసనసభలో ప్రవేశపెట్టింది. కాంగ్రెస్ నాయకులతో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వ హయాములో మొదటి రైల్వే బడ్జెట్ యిదే. ఈ బడ్జెట్ అంచనాం ప్రకారం 183 కోట్ల రూపాయలు రాబడి; 135½ కోట్లు ఖర్చు: 47½ కోట్లు మిగులుతవి. అరుగుదల నిధి 15 కోట్లు, వడ్డీక్రింద 26 కోట్లు, జనరల్ రెవెన్యూకు 7 కోట్లు, బెటరుమెంటు నిధికి 6 కోట్లు, రైల్వే రిజర్వు నిధికి 6 కోట్లు, మొత్తం 60 కోట్లను యీ మిగిలిన 47½ కోట్లనుంచి యివ్వాలి.

ఈ మొత్తం చాలదు కాబట్టి, కొరతపడిన 10 కోట్లను సంపాదించుకునేందుకు, యీ బడ్జెటును ప్రవేశపెట్టిన రైల్వే ట్రాన్స్‌పోర్టు సభ్యుడు జాన్‌మత్తయి, ప్రయాణ దార్ల రూపాయకు 0–1–0 చొప్పున ఆహార పదార్థాలమీద సేరుకు పైసా, గుడ్డల మీద గజానికి పైసా చొప్పున రవాణా రేట్లను [illegible]

సామ్రాజ్యవాద బడ్జెటులాగానే వుంది

[illegible]

1940 లో హెచ్చింపులు

[illegible]

కార్మికులపై సానుభూతి పోగొట్టే కుటిలయత్నం

[illegible]

నిలవబట్టును ప్రజావసరాలకు ఖర్చు చేయాలి

[illegible]

ప్రజావసరాలకోసం కార్మికుల పోరాటం

[illegible]

ఆంధ్రలో ప్రధాని ప్రకాశంగారి సంచారం

ఈ నెల 20-25 తేదీల మధ్య

[illegible]

వినా కష్టనిష్టూరాలను ప్రధానికి చెప్పండి

[illegible]

మద్రాసు ఇంజనీరింగ్ విద్యార్థులపై చర్య

కామ్రేడ్ వెంకటేశ్వర్లు ప్రకటన

[illegible]

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక	0—8—0
వారపత్రిక సంఙ చందా	0—3—0

ఎక్కడచూచినా ఇనుపగజ్జల తల్లి వికృతనృత్య ప్రదర్శనమే!

దేశాన్ని సుభిక్షంచేస్తామన్న కాంగ్రెసుమంత్రుల వాగ్దానాలు ఆపదమొక్కులేనా?

దేవుడిపేరిట దొంగవ్యాపారం

[illegible]

మునగాల పరగణాలో

[illegible]

గ్రామ కమిటీ అధ్యక్షుని మౌనం

[illegible]

నూనెలేక జుట్టు గొరిగిస్తున్నారు

[illegible]

దివిసీమ 60 గ్రామాల్లో కరువు

[illegible]

చాకలి చౌడు కరువు

[illegible]

కొబ్బరికాయ 8 అణాలు

[illegible]

బీద ప్రజల గోడు

[illegible]

కొబ్బరినూనె దొంగ దొరికాడు

[illegible]

నెల్లూరులో తీవ్ర పరిస్థితి

[illegible]

పీపుల్స్‌వార్ నిధి

దేశభక్తులందరికీ విజ్ఞప్తి

[illegible]

'ఎర్రజండాను తీయను'

లాంఛియజమాని జబాబు

[illegible]

పార్టీ నిధి

కష్టజీవుల విరాళాలు

[illegible]

పెదపాలపర్రు

కొత్తపట్నంలో

వల్లికొండ తాలూకాలో

వల్లిపాడులో

ఎస్. ఐ. ఆర్. లేబరు యూనియన్ తొలగింపు

[illegible]

ప్రపంచ యువజన ప్రతినిధులకు బెజవాడలో స్వాగతం

[illegible]

శిరువెళ్ల తాలూకా రైతు మహాసభ

ఎర్రగుంట్లలో ఫిబ్రవరి 26

[illegible]

'కాంగ్రెసుకే కళంకం'

ఆర్డినెన్సుపై కాంగ్రెసువాదుల నిరసన

కర్నూలుజిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు

[illegible]

వినుకొండ తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు

[illegible]

కర్నూలుజిల్లా కాంగ్రెసునాయకుడు

[illegible]

కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెసు ఉపాధ్యక్షుడు

[illegible]

తాలూకా కాంగ్రెసు కమిటీ సభ్యుడు

[illegible]

పట్టణ కాంగ్రెసు కమిటీ సభ్యుడు

[illegible]

నిర్బంధ విధానానికి అసమ్మతిగా అధ్యక్షపదవికి రాజీనామా!

[illegible]

— ఆర్. సుబ్బరామయోగి

చెరకుబెల్లం అమ్మకం కంట్రోలు సడలింపు

[illegible]

చింతామణి, సుజనరంజని ప్రెస్‌కార్మికుల సమ్మె

[illegible]

గన్నవరం తాలూకా మాజీ సైనికుల సభ

ఇందుపల్లిలో మార్చి 2 న

[illegible]

ప్రధాని ప్రకాశంగారికి ఆంధ్ర కమ్యూనిస్టుల జవాబు

రచయిత : పుచ్చలపల్లి సుందరయ్య

[illegible]

పోలీసు కాల్పులకు 15 మంది రైతులబలి

బెంగాల్ జమీందార్లకు తోడువెళ్లి పోలీసులుచేసిన దౌర్జన్యాలు

బేలూర్ఘాట్, (బెంగాల్) ఫిబ్రవరి 20

బేలూర్ఘాటుకు సమీపంలో సాయుధ పోలీసులు తుపాకులు కాల్చడంవలన 15 మంది రైతులు చనిపోయారనీ, చాలమంది గాయపడ్డారనీ తెలుస్తూంది.

[illegible]పూర్ అనే గ్రామంలో జమీందార్లకు సహాయం చేయడానికై పెద్ద సాయుధ సైనిక దళం నాలుగు లారీలలో వచ్చింది. 'తేభాగా' (రెండువంతులు రైతుకు ఒకవంతు జమీందారుకు) ఉద్యమంలో రైతులు అధికమక్తాలు నిరాకరించి తమ యిండ్లకు చేర్చుకొన్న ధాన్యాన్ని జమీందారులకు స్వాధీనపరచడానికై వీరు వచ్చారు. గ్రామంలోకి వచ్చి జమీందారు యొక్క గోదాన్‌లను దోచిందారని నేరుపెట్టి నలుగురు కమ్యూనిస్టులను అరెస్టు చేసి జమీందారు కచేరికి తీసుకువెళ్ళారు. తమ నాయకులను విడుదలచేయవలసిందంటూ వేలకొలదిమంది స్త్రీ పురుషులు వారి వెంటపడ్డారు. వారిని చెదరగొట్టడం అనే పేరున పోలీసులు కాల్చగా 15 గురు అక్కడే చచ్చిపోయారు. వారిలో ఒక స్త్రీ కూడా వుంది. చాలమంది తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తర బెంగాల్ చాలా గంద్రగోళంగా వుంది.

ఫార్వర్డుబ్లాకు వారి అరెస్టులు

విద్యార్థికాంగ్రెసుకార్యదర్శికూడా అరెస్టు అయ్యాడు

బొంబాయి, ఫిబ్రవరి 20

నేడు బొంబాయి పోలీసుల డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు ఏలికలో బొంబాయిరాష్ట్ర ఫార్వర్డుబ్లాకు ఆఫీసుపై దాడిచేశారు. కార్యదర్శుల గిరిధరదక్కర్, మాధవమీనన్‌గార్లను, ప్రచార కార్యదర్శి [illegible]వింగమ, మరి 15 గురిని అరెస్టు చేశారు.

బొంబాయిరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి [illegible]ంతిలాల్ కొఠారికూడా పోలీసులు [illegible]చేశారు.

గవర్నమెంటు నిషేధాన్ని లెక్కచేయక [illegible] రాష్ట్ర ఫార్వర్డుబ్లాకు, రాష్ట్రవిద్యార్థి [illegible]గేదు సంస్థలు 23 వ తేదీనాడు భారత [illegible] సమ్మె స్మారకంగా చౌపాటిలో [illegible]గు జరుపుతామని ప్రకటించాయి. [illegible]సందర్భంలో ఈ అరెస్టులు జరిగినాయని [illegible]స్తూంది.

పంజాబులో లీగు ఉద్యమం

రాజీ ప్రయత్నాలు

లాహోర్, ఫిబ్రవరి, 20

అఖిల భారత ముస్లింలీగ్ కార్యవర్గ [illegible]డు ఖ్వాజానజీముద్దీను పంజాబు [illegible]త్వంతో రాజీ రాయబారాలు నడుపుతు[illegible]. సంధికి షరత్తులలో వున్న ప్రధాన [illegible]లు అంగీకరించకుంటే లాభంలేదని [illegible] పంజాబు గవర్నరుకు తెలిపాడు. [illegible]చేత నేడు పంజాబు ముస్లింలీగ్ అధ్య[illegible] మామ్దోత్ నవాబును, ఫిరోజ్‌ఖానను[illegible], కమార్ షౌకత్, ముంతాజ్ దౌల్తానాను గుజరాత్ జైలునుండి లాహోరు తీసుకు వచ్చారు. వారిని ఒక యింటిలో పెద్ద దిట్టంగా పోలీసు బందోబస్తు పెట్టారు. రాత్రివేళ పంజాబు ప్రభుత్వం ఇచ్చిన షరతులను తీసుకొని మధ్యవర్తులు ఆ నాయకులను కలుసుకొన్నారు. నజీముద్దీన్ వెళ్ళి వారిని కలుసుకొనడానికి అనుమతించలేదు.

వర్కింగ్‌కమిటీతో ఆలోచించాలి

చర్చలు ఏ విధంగా జరిగినాయో స్పష్టం కావడంలేదు. కాని ఒకటిమాత్రం తెలుస్తూ[illegible]. లీగ్ కార్యవర్గంతో సంప్రదించనిదే

పంజాబు ఆర్డినెన్సు సవరణ

లాహోరు ఇస్లామియా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు మాలిక్ ఉమర్ హయత్‌ను చట్ట విరుద్ధంగా అరెస్టు చేశారని లాహోరు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటీషను పెట్టారు. హైకోర్టు ఫుల్ బెంచినేడు పిటిషన్‌పై తీర్పు చెప్పారు. పంజాబు ప్రజారక్షణ ఆర్డినెన్సు ప్రకారం ఎవ్వరినైనా శిక్షించవలసిందే గాని, దీర్ఘ కాలం నిర్బంధించి వుంచడానికి వీలులేదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఆ ప్రకారం డాక్టరు మాలిక్‌ను విడిచి పెట్టాలని తీర్పుచెప్పారు.

వెంటనే గవర్నరు దివెయిన్ చేయడానికి అధికారం ఇస్తూ ఆర్డినెన్సుకు ఒక సవరణను ప్రకటించారు. డాక్టరు మాలిక్ కోర్టు ఆవరణలోనే ఈ సవరణను పురస్కరించుకొని తిరిగి జైలులో పెట్టబడ్డారు.

ప్రభుత్వపు రాజీ షరతులపై వారు తమ అభిప్రాయాలను చెప్పడానికి నిరాకరించారట.

ఉదయమే మరల ముగ్గురు నాయకులను కసూర్ సబ్‌జైలుకు తీసుకుపోయారు.

ఫ్రాన్సు పోలెండు స్నేహపుటొడంబడిక

పారిస్, ఫిబ్రవరి 19

పోలెండు-ఫ్రాన్సు దేశాలకు సాంస్కృతిక, స్నేహపుటొడంబడిక కుదిరింది. నిన్న ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

పోలెండు విదేశాంగమంత్రి ఒడంబడికపై సంతకంపెట్టి ఇలా అన్నాడు:

"యూరప్‌లో జర్మన్ దురాక్రమణభయం తిరిగి లేకుండా చేయడమే పోలెండు విదేశాంగ విధానంయొక్క ముఖ్యోద్దేశం.

"ప్రపంచశాంతిని సుస్థిరం చేయడానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, రష్యాలు నాలుగూ ఒక ఒడంబడిక చేసుకోవాలి."

జర్మనీని ఒక ఫెడరల్ రాజ్యాంగంగా నిర్మించాలని ఫ్రాన్సు అభిప్రాయం. బలమయిన ప్రజాతంత్ర కేంద్రప్రభుత్వంకింద జర్మనీ ఏకరాజ్యంగానే ఉండాలని పోలెండు కోరిక. ఈ అభిప్రాయ భేదాలను సరిచేసుకోడానికి అవకాశాలు లేకపోలేదని పోలెండు విదేశాంగమంత్రి తెలిపాడు.

"పోలెండుచుట్టూ ఒక యినుపతెర ఉందని సామ్రాజ్యవాద వర్గాలు చేస్తున్న ప్రచారం వట్టి అబద్ధమనడానికి ఫ్రాన్సుతో ఇప్పుడుచేసుకొన్న ఒడంబడికే ఒక నిదర్శనము"ని అన్నాడు.

మలబారులో ఆర్డినెన్సు నగ్ననృత్యం చేస్తోంది

పోలీసులు ఇళ్లు కొల్లగొడుతున్నారు

(మా విలేఖరి)

చంపురం, ఫిబ్రవరి 17

మలబారులో నేడు 'ఆర్డినెన్సు' పేరిట పోలీసులజులుం విలయతాండవం చేస్తున్నది. చరాస్తులు స్వాధీనం చేసుకోవచ్చుననే అధికారంతో పోలీసులుచేయగల దౌర్జన్యాలు ఎంత భయంకరంగా వుంటాయో మలబారులో కనబడుతూంది. ఈ నెల 10 వ తేదీన కామ్రేడ్ కన్నంబు ఇంటిని దోచుకొని పోయినప్పుడు పోలీసులు యీ దిగువ వస్తువులు పట్టుకుపోయారు. వానిని పట్టే 'ఆర్డినెన్సు'ను, పోలీసురాజ్యాన్ని సమర్థించే వారు ప్రజలకు ఎంత అపకారం చేస్తున్నారో, తెలుసుకోవచ్చు.

ఇత్తడి గరిటె	1	కంచుపళ్ళెం	1
ఇత్తడికిరసన్ బుడ్డి	1	ఇత్తడిగ్లాసులు	2
ఇత్తడి చంబులు	2	ఇత్తడిచెంబులు	2
రాగిబిందెలు	3	ఇత్తడిబిందె	1
ట్రంకుపెట్టె	1	కావడిపెట్టెలు	2
పందుగుపెట్టె	1	జాడీ	1
అద్దాలు	2	దుప్పటులు	2
దాల్చి	1	కప్పులు	3
సాసరు	1	గాజుగ్లాసులు	2
పింగాణిపళ్ళెం	1	పెద్దసీసాలు	10
గుడ్డసంచి	1	తోలుసంచి	1
కుట్టుపోగు	1	లుంగీలు	6
పైజామాలు	3	అండర్‌వేర్సు	3
చొక్కాలు	6	స్వెట్టరు	1
దిన్నెలు	1	బెంచీ	1
కుర్చీపీట	1	ఇంటితలుపు	1
గాడిదెచెక్కలు	4	రోకళ్ళు, రోలు	
చేట	1	కొబ్బరికోరం	1

ధాన్యం నిత్తనాలు 6 బస్తాలు (లేక 260 మలబారు సేర్లు)

ధాన్యం 220 సేర్లు (గాదె బద్దలుకొట్టి తీశారు)

ఉప్పుడు బియ్యం	16 సేర్లు.
ఉడకబెట్టిన ధాన్యం	10 సేర్లు
నన్నరకం "	21 సేర్లు
పచ్చి బియ్యం	1½ సేర్లు
ఇత్తడి గిన్నెలు (చిన్న-పెద్ద)	6

ఇత్తడి లాంతరు	1
ఇత్తడి హాంగింగ్ లైటు	1
పీకదాన్లు (ఉమ్మి తొట్టెలు)	2
బార్లమూకుడు (ఇత్తడిది)	1
నోటుబుక్కులు, పెన్సిళ్ళు	
క్యూటికూరా పౌడరు	1
హెయిర్ ఆయిల్‌సీసా	1
పార్టీ సాహిత్యం	
కామ్రేడ్ కన్నంబు పార్టీకార్డు	
రొక్కంసొమ్ము 233 రూపాయలు	

(కావడిపెట్టెలోను, పందుగపెట్టెలోను బట్టలున్నాయి. లెక్కలు ఇవ్వడం కష్టం).

ఇదేవిధంగా ఇతర కామ్రేడ్సు ఇండ్లలోను, వారి అత్తవారి యిండ్లలోను సమస్తము తుడిచిపట్టుకు పోతున్నారు. ఈవిషయాలు ప్రభుత్వానికి తెలియపరచబడినాయి.

కోయంబత్తూరు సమ్మెలో ప్రధాని మధ్యవర్తి

మద్రాసు, ఫిబ్రవరి 20

కోయంబత్తూరు బట్టలమిల్లు కార్మికుల సమ్మె సందర్భములో కార్మిక ప్రతినిధులు, మిల్లుయజమానుల ప్రతినిధులు కూడా మద్రాసు ప్రధాని ప్రకాశంగారి మధ్యవర్తిత్వానికి కట్టుబడి వుండడానికి ఒప్పుకున్నారు. దానిపై ప్రకాశంగారు రెండు పక్షలవారికీ ఒక విజ్ఞప్తిని ప్రకటించారు.

"దేశంలో నూలు, బట్టకరువు బహు తీవ్రంగా వుండడంచేత కార్మికులు వెంటనే సమ్మెమాని పనిలోనికి వెళ్ళాలనీ, యజమానులు మిల్లులు తెరిచి పనివారిని తీసుకోవాలనీ కోరుతున్నాను. బోనసువిషయం నేను తేలుస్తాను. కార్మికులు సమ్మెనోటీసు ఇచ్చిన డిసెంబరు 27 నాటికి పనులలో వున్న కార్మికులందరినీ యజమానులు పనులలోకి రానివ్వాలి."

బ్రిటిష్ పెట్టుబడిదారులకు అట్లీ అభయహస్తం

(మొదటిపేజీ తరువాయి)

"అధికారాన్ని ఎవరికి అప్పగించాలని భావిస్తామో ఆ ప్రతినిధులతో అధికార వినిమయం విషయంలో ఏర్పడే సమస్యలను చర్చించి ఒడంబడికలు చేసుకునేందుకు బ్రిటన్ రాయబారాలు సాగిస్తుంది.

"భారత దేశంలో నున్న బ్రిటిష్ వర్తకులు, పారిశ్రామికులు యీ కొత్త పరిస్థితులలో తమ వర్తకానికి, పరిశ్రమలకు నూతన రంగం ఏర్పడుతూంది. అందుకు వారు ఎదురుచూస్తారని బ్రిటిష్‌ప్రభుత్వం విశ్వసిస్తున్నది. ఇండియాకు, బ్రిటన్‌కు వున్న వాణిజ్య సంబంధం చిరకాలాను గతమైనది. అది అలాగే సాగుతుంది. అందువల్ల ఇరువురికీ ప్రయోజనముంది.

బ్రిటిష్ ప్రజల పక్షంగా సద్భావ శుభాశీస్సులను భారత ప్రజలకు సమర్పిస్తున్నాము. రాజ్యాంగంలో ఎన్ని మార్పులు వచ్చినా బ్రిటన్-ఇండియా ప్రజల సంబంధ బాంధవ్యాలు తెగిపోరాదు. భారత క్షేమానికై చేతనైనంత పని చేయాలని మేము ఆశిస్తున్నాము."

వేవెల్ ఉద్యోగానికి స్వస్తి

పై అధికార పత్రాన్ని చదివిన తర్వాత, అట్లీ యిలా అన్నాడు:

"లార్డ్ వేవెల్‌ను గూర్చిన ప్రకటనను సభ్యులు వినాలని వుంటారు. వేవెల్‌ను 1943 లో వైస్రాయిగా నియమించాము. ఈ పదవి యుద్ధకాలపుదేనని అప్పుడే అంగీకరించాము. ఏమైనప్పటికి భారతదేశంలోని యీ నూతన దశ యీ యుద్ధకాలపు నియామకాన్ని ముగించడానికి తగిన సమయమని భావిస్తున్నాము.

"వేవెల్‌గారి స్థానంలో లార్డు మౌంట్ బాటన్‌ను రాజుగారు నియమించారు. బ్రిటిష్ ఇండియా ప్రభుత్వబాధ్యతను భారతీయులకు అప్పగించే కర్తవ్యం ఈయనకు అప్పగించబడింది. ఈయన మార్చిలో పదవీ స్వీకారం చేస్తారు" "వేవెల్‌కు ప్రభుబిరుదం (ఎరల్‌డం) ఇస్తూ ఒక ప్రకటనను అట్లీ చేశారు.

వేవెల్ తొలగింపుపై ప్రశ్నల పరంపరం

వెంటనే చర్చిల్‌లేచి ఇలా అడిగారు:

"ఈ సమయంలో వేవెల్ ఉద్యోగాన్ని రద్దుచేయడానికి కారణాలు చెబుతారా? వైస్రాయికి బ్రిటిష్ ప్రభుత్వానికి వచ్చిన అభిప్రాయభేదాలు సూచిస్తారా?"

అట్లీ: లేదు. వేవెల్ వైస్రాయి ఉద్యోగము మారిందని చెప్పాను. అంతకంటే ఇంకేమీ చెప్పదలచుకోలేదు."

చర్చిల్: "మీరు మాతో సకారణంగా ప్రవర్తించాలి. వేవెల్‌ది యుద్ధకాలపు ఉద్యోగమే అయితే 8 నెలలక్రితమే ముగియవలసింది, మూడేళ్ళే అయితే గత జూనునెలలో ముగియవలసింది. ఇప్పుడు వైస్రాయిని బర్తరఫ్ చేసి వేయడ మెందుకు?

అట్లీ: "భారతసమస్యదశ మారింది. ఇప్పుడు మార్పుచేయడం అవసరమని తలచాము."

చర్చిల్: ఇలా చేయడానికి కారణాలు చెప్పాలి. మాకు నిజం చెప్పకూడదా?

అట్లీ: ముందు చెప్పిందానికన్నా ఎక్కువ చెప్పను.

చర్చిల్ తిరిగి తన కోరికను తెలియజేశాడు. లిబరల్‌పార్టీ నాయకుడిలా ప్రశ్నించాడు: "ఈ విషయంలో త్వరలో పార్లమెంటు చర్చను ఏర్పరుస్తారా? మీరు చెప్పిన తేదీనాటికి కాంగ్రెసు-లీగులు సమాధానపడకపోయినా ఆ రోజుకు అధికారం అప్పగిస్తారా?

అట్లీ: "చర్చకు మాకేమీ అభ్యంతరం లేదు."

మరలచర్చిల్‌లేచి వైస్రాయితొలగింపుపై ప్రశ్నించాడు. దీనిపై అట్లీ కారణాలు చెప్పనక్కరలేదన్నారు. సర్ అండర్సన్ ఎవ్వో చిక్కులుండగా భారతదేశ అధికారం అప్పగించడ వీలవుతుందా అని అడిగారు.

అట్లీ: ఇప్పుడు సందిగ్ధ స్థితి ఏర్పడినమాట వాస్తవం. దీనిని తొలగించాలనే ఈ ప్రకటన చేశాం. కొందరు ఇలాగే కాలం సాగిస్తామని చూస్తున్నారు. మే మేదో నిశ్చయం జరపాలని చూస్తున్నాము. ఈ విషయం ప్రశ్నోత్తరాలలోకన్నా చర్చలోనే బాగా తేలుతుంది."

అట్లీ తటపటాయింపు

బ్లాక్‌బర్న్: అధికారాన్ని అప్పగించడంతో రక్షణ బాధ్యతను పూర్తిగా వదలివేస్తారా?

అట్లీ: భారతీయులే వారి ప్రభుత్వానికి బాధ్యులు కావాలని మనము అంగీకరించాము. ఇలాంటి సందిగ్ధ స్థితిలో ఎన్నాళ్ళో [illegible] వుండడంవలన ప్రయోజనం లేదు.

బట్లర్: జూన్ లోగానే శాసనాన్ని పార్లమెంటులో పెడతారా? ఈ సంవత్సరం మాత్రమే వ్యవధి చాలా? లేదాలు తొలగకున్నా సరే భారతదేశాన్ని అరాచకానికి అప్పగిస్తారా?

అట్లీ: అది మా ఉద్దేశంకాదు. ఇవన్నీ చర్చలో తేల్చడం మంచిదనుకుంటాను.

తర్వాతకూడ చర్చిల్ వైస్రాయి తొలగింపుపై పట్టుబట్టాడు. అట్లీ ఏమీ చెప్ప నిరాకరించాడు. ఈ పదవికి లేబర్ మెంబరునుగాని, ట్రేడ్‌యూనియన్ నాయకుని గాని నియమించరాదా అని కమ్యూనిస్టు సభ్యుడు గలాచర్ అడగ్గా అట్లీ జవాబు చెప్పలేదు.

ప్రభువుల సభలో కూడ లార్డు లాస్టెన్ల ఇదే ప్రకటనను చేశారు. ఢిల్లీనుండి కూడా ఈ ప్రకటన వెలువడింది.

ఆటంబాంబులను నిర్మూలించాలని సోవియటు పట్టుదల

వాషింగ్టన్, ఫిబ్రవరి 19

భద్రతాసంఘంలో పరమాణుశక్తి కంట్రోలును గురించి అమెరికా సూచించిన ప్లానుపై చర్చ సాగుతూంది. ఈ ప్లానును పరమాణుశక్తి ఉపసంఘంలో అమెరికా, బ్రిటనులు సంఖ్యాబలంతో నెగ్గించుకున్నాయి.

ఆటంబాంబుల ఉత్పత్తిని తాము గుత్తసొమ్ముగా ఉంచుకోవాలనే దృష్టితోనే అమెరికా ఈ ప్లాను తయారుచేసిందని సోవియటు ప్రతినిధి గ్రోమికో దీనిని మొన్న ఖండించాడు.

ఈవేళ గ్రోమికో ఈప్లానుకు 12 సవరణలు ప్రతిపాదించాడు.

ఆటం ఆయుధాలను నిషేధిస్తూ ఒక అంతర్జాతీయ నిబంధనావళిని తయారుచేయాలనీ, తయారయివున్న ఆటంబాంబులు మొదలైన వాటిని ధ్వంసంచేయాలనీ, పరమాణుశక్తిపై అంతర్జాతీయ కంట్రోలు పెట్టాలనీ ఈ ప్రతిపాదనలు కోరాయి. ఈ అంతర్జాతీయ కంట్రోలు సంస్థ భద్రతాసంఘ నియమావళికి లోబడి వుండాలి - వీటో మాత్రం దీనికి వర్తించాలని ఒక సవరణ సూచించింది.

ఈకంట్రోలుకు పెద్దగా భంగంకలిగిన పరిస్థితుల్లో మిత్రరాజ్యాలు తమ ఆత్మరక్షణ హక్కును అమలు జరుపుకోవచ్చునని ఒక సవరణ సూచించింది. అమెరికా ప్లానులో, కంట్రోలుకు భంగం కలుగుతుందనే అనుమానం వుంటే చాలు మిత్రరాజ్యాలు ఆత్మరక్షణ సన్నాహాలను పూనుకోవచ్చునని వుంది.

చైనా పత్రికల ఆరోపణలు

టాస్ ఖండన

మాస్కో, ఫిబ్రవరి 20

సోవియటు ప్రభుత్వం చైనా కమ్యూనిస్టులకు ఆయుధాలను సప్లయి చేస్తూందనీ, తన అధీనంలో వున్న చైనా సౌకర్యాలను కమ్యూనిస్టుసేనల రవాణకు ఉపయోగిస్తున్నదనీ చైనా పత్రికలు కొన్ని అభూతకల్పనలు సాగించాయి. ఈ వార్తలు వట్టి నీచప్రచారమని సోవియటు అధికారవార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada

END OF ISSUE